



జనం మెచ్చిన జగనన్న పాలనకు 4 వసంతాలు

ప్రగతి పథంలో అమలాపురం నియోజకవర్గం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులుగా 4 వసంతాలు దిగ్విజయంగా పూర్తిచేసుకున్న సందర్భంగా శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గార్కి అధికార యంత్రాగానికి, సహకరించిన నియోజకవర్గ ప్రజానీకానికి ఇవే నా హృదయపూర్వక శుభాకాంక్షలు

గత నాలుగు సంవత్సరాలలో జరిగిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదిక అమలాపురం రూరల్

	పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి మొత్తం (కోట్లలో)
1.	జగనన్న అమ్మ ఒడి	21,549	30.16
2.	వైఎస్సార్ కాపునేస్తం	5,302	7.95
3.	వైఎస్సార్ చేయూత	13,472	25.26
4.	వైఎస్సార్ నేతన్న నేస్తం	2,945	7.06
5.	వైఎస్సార్ ఆసరా	17,556	49.02
6.	వైఎస్సార్ పెన్షన్ కానుక	41,097	73.80
7.	వైఎస్సార్ రైతు భరోసా	14,451	19.50
8.	వైఎస్సార్ ఉచిత పంటల భీమా	1,384	1.66
9.	వైఎస్సార్ ఇన్‌పుట్ సబ్సిడీ	3,545	2.83
10.	వైఎస్సార్ మత్స్యకారభరోసా	12	0.12
11.	జగనన్న వసతి దీవెన	5,876	11.75
12.	జగనన్న విద్యాదీవెన	8,548	25.64
13.	వైఎస్సార్ వాహన మిత్ర	1,455	1.45
14.	అర్చకులు, ఇమామ్లు, మౌజామలు/పాస్టర్లు	96	0.57
15.	జగనన్న చేదోడు	1,611	1.61
16.	వైఎస్సార్ భీమా	104	2.20
17.	వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	539	0.59
18.	వైఎస్సార్ ఇ.బి.సి. నేస్తం	581	0.87
19.	వైఎస్సార్ కళ్యాణమస్తు / షాదీతోఫా	23	0.23
	డి.బి.టి మొత్తం	1,40,146	262.27
	అభివృద్ధి కార్యక్రమాలు (నాన్ డి.బి.టి)		
20.	జగనన్న తోడు	2,227	22.27
21.	జగనన్న గోరుముద్ద	43,058	40.58
22.	వైఎస్సార్ సంపూర్ణ పోషణ	13,250	18.55
23.	వైఎస్సార్ జగనన్న ఇళ్ళ పట్టాలు	2.063	103.50
24.	జగనన్న విద్యా కానుక	12.924	6.45
25.	నాడు - నేడు స్కూల్స్ ఫేజ్-1		92.64
26.	నాడు - నేడు స్కూల్స్ ఫేజ్-2		21.64
	నాన్ డి.బి.టి మొత్తం	73,522	191.35
	మొత్తం డి.బి.టి + నాన్ డి.బి.టి.	2,13,668	567.9

గత నాలుగు సంవత్సరాలలో జరిగిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదిక అమలాపురం మున్సిపాలిటీ

	పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి మొత్తం
1.	జగనన్న అమ్మ ఒడి	3527	52371000
2.	జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యాదీవెన	971	9539329
3.	వైఎస్సార్ వాహనమిత్ర	162	1431000
4.	జగనన్న తోడు	1087	10573000
5.	వైఎస్సార్ చేయూత	1413	26493750
6.	జగనన్న చేదోడు	315	3042000
7.	వైఎస్సార్ పెన్షన్ కానుక	4636	11953000
8.	వైఎస్సార్ ఆసర	6220	66025090
9.	వైఎస్సార్ భీమ	24	2400000
10.	ఇ.బి.సి నేస్తం	317	4605000
11.	వైఎస్సార్ కాపు నేస్తం	937	13866000
12.	వైఎస్సార్ అగ్రి గోల్డ్ బెనిఫిషరీస్	108	1024730
13.	వైఎస్సార్ పేదలందరికి ఇళ్ళు	2423	892000
14.	వైఎస్సార్ కళ్యాణమస్తు	10	750000
	మొత్తం డి.బి.టి + నాన్ డి.బి.టి.	22150	2049965899
15.	నాడు - నేడు స్కూల్స్	15 స్కూల్స్	6.89 కోట్లు
16.	టిడ్కో ఇళ్ళు	1632	143.52 కోట్లు
	మొత్తం		150.41 కోట్లు

గత నాలుగు సంవత్సరాలలో జరిగిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదిక ఉప్పలగుప్తం మండలం

	పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి మొత్తం (కోట్లలో)
1.	జగనన్న అమ్మ ఒడి	15,338	64.41
2.	వైఎస్సార్ కాపునేస్తం	4,217	6.32
3.	వైఎస్సార్ చేయూత	8,495	15.93
4.	వైఎస్సార్ నేతన్న నేస్తం	613	1.47
5.	వైఎస్సార్ ఆసరా	14,262	27.96
6.	వైఎస్సార్ పెన్షన్ కానుక	23,100	64.80
7.	వైఎస్సార్ రైతు భరోసా	14,602	19.71
8.	వైఎస్సార్ ఉచిత పంటల భీమా	884	0.84
9.	వైఎస్సార్ ఇన్‌పుట్ సబ్సిడీ	2,443	1.87
10.	వైఎస్సార్ మత్స్యకారభరోసా	204	0.20
11.	జగనన్న వసతి దీవెన	3,869	3.87
12.	జగనన్న విద్యాదీవెన	5,250	18.32
13.	వైఎస్సార్ వాహన మిత్ర	908	0.91
14.	అర్చకులు, ఇమామ్లు, మౌజామలు/పాస్టర్లు	73	0.40
15.	జగనన్న చేదోడు	780	0.78
16.	వైఎస్సార్ భీమా	53	0.53
17.	వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	242	0.32
18.	వైఎస్సార్ ఇ.బి.సి. నేస్తం	183	0.27
19.	వైఎస్సార్ కళ్యాణమస్తు / షాదీతోఫా	16	0.16
	డి.బి.టి మొత్తం	95,532	229.07
	అభివృద్ధి కార్యక్రమాలు (నాన్ డి.బి.టి)		
20.	జగనన్న తోడు	882	0.88
21.	జగనన్న గోరుముద్ద	22,620	22.62
22.	వైఎస్సార్ సంపూర్ణ పోషణ	8,250	10.21
23.	వైఎస్సార్ జగనన్న ఇళ్ళ పట్టాలు	2,300	57.50
24.	జగనన్న విద్యా కానుక	9,314	4.87
	నాన్ డి.బి.టి మొత్తం	43,366	96.08
	మొత్తం డి.బి.టి + నాన్ డి.బి.టి.	1,38,898	325.15

గత నాలుగు సంవత్సరాలలో జరిగిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదిక అల్లవరం మండలం

	పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి మొత్తం (కోట్లలో)
1.	జగనన్న అమ్మ ఒడి	16082	21.1
2.	వైఎస్సార్ కాపునేస్తం	3590	5.482
3.	వైఎస్సార్ చేయూత	10428	22.2
4.	వైఎస్సార్ నేతన్న నేస్తం	25	0.06
5.	వైఎస్సార్ ఆసరా	4,092	34.26
6.	వైఎస్సార్ పెన్షన్ కానుక	29750	372.04
7.	వైఎస్సార్ రైతు భరోసా	20080	37.67
8.	వైఎస్సార్ ఉచిత పంటల భీమా	3327	2.30
9.	వైఎస్సార్ ఇన్‌పుట్ సబ్సిడీ	3,297	2.58
10.	వైఎస్సార్ మత్స్యకారభరోసా	2168	2.55
11.	జగనన్న వసతి దీవెన	5857	6.21
12.	జగనన్న విద్యాదీవెన	6060	7.38
13.	వైఎస్సార్ వాహన మిత్ర	1239	1.24
14.	అర్చకులు, ఇమామ్లు, మౌజామలు/పాస్టర్లు	76	0.41
15.	జగనన్న చేదోడు	1434	1.43
16.	వైఎస్సార్ భీమా	74	0.9
17.	వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	84	0.85
18.	వైఎస్సార్ ఇ.బి.సి. నేస్తం	509	0.75
19.	వైఎస్సార్ కళ్యాణమస్తు / షాదీతోఫా	35	0.3
	డి.బి.టి మొత్తం	108,207	519.71
	అభివృద్ధి కార్యక్రమాలు (నాన్ డి.బి.టి)		
20.	జగనన్న తోడు	900	0.90
21.	జగనన్న గోరుముద్ద	24960	24.65
22.	వైఎస్సార్ సంపూర్ణ పోషణ	8360	11.21
23.	వైఎస్సార్ జగనన్న ఇళ్ళ పట్టాలు	480	1.38
24.	జగనన్న విద్యా కానుక	9356	4.89
	నాన్ డి.బి.టి మొత్తం	44,056	43.03
	మొత్తం డి.బి.టి + నాన్ డి.బి.టి.	152,263	562.74

ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ 135 వర్కులకు 17.06 కోట్లు

పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగము ద్వారా 1031 వర్కులకు 140.68 కోట్లు

పంచాయితీ రాజ్ ప్రాజెక్టు విభాగం ద్వారా 60 వర్కులకు 108.97 కోట్లు

శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు

సంక్షేమం మరియు అభివృద్ధికి మొత్తం ఖర్చు రూ.2077.77 కోట్లు



పినిపే విశ్వరూప్

రాష్ట్ర రవాణా శాఖామాత్యులు

క్లుప్తంగా

ఎనిమిది కాసుల ఆభరణాల చోరీ

కొవ్వూరు: స్థానిక కొవ్వూరమ్మ గుడి వీధిలో ఎనిమిది కాసుల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. దీనిపై బాధితురాలు పల్లి సత్య వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్టు పట్టణ ఎస్సై బి.దుర్గాప్రసాద్ తెలిపారు. కొత్త ఇంటిని నిర్మించుకుంటున్న వెంకటలక్ష్మి తాత్కాలిక నివాసంలో ఉంటోంది. నిర్మాణంలో ఉన్న ఇంటి పైఅంతస్తులో అలమారాలోని బాక్సులో ఈనెల 4న ఎనిమిది కాసుల బంగారు ఆభరణాలను భద్రపరిచింది. ఆరో తేదీన చూసేసరికి కనిపించడం లేదని సోమవారం ఆమె ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు..

చెరువులోని గుర్రపు డెక్కలో చిక్కుకుని గేదె మృతి

తాళ్లపూడి: చెరువులోని గుర్రపు డెక్క, తూడులో చిక్కుకుపోయి ఊపిరాడక పాడి గేదె మృతి చెందింది. మండలంలోని పెద్దేవం గ్రామంలోని సుగంధి చెరువులో నాలుగు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పశువులు నీటి కోసం సుగంధి చెరువులోకి వెళుతుంటాయి. ఈ చెరువు మొత్తం గుర్రపు డెక్క, తూడు పెరిగిపోయి ఉంద. వేసవి తాపం కారణంగా గేదెలు చెరువులోకి దిగగా గుర్రపు డెక్కలో మునిగిపోయి ఊపిరి ఆడక ఒక గేదె మృతి చెందినట్టు గ్రామస్తులు తెలిపారు. స్థానికులు గుర్తించి ఆ పశువు కళేబరాన్ని బయటకు తీశారు. గతంలో పంచాయతీకి ఆదాయ వనరుగా ఉన్న ఈ చెరువును ఇప్పుడైనా అధికారులు స్పందించి శుభ్రం చేయాలని ఆ గ్రామ రైతులు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



అరుగుల ప్రసాద్

మధురపూడి: కోరుకొండ మండలం పశ్చిమగానుగూడెం గ్రామానికి చెందిన అరుగుల ప్రసాద్ (24) రాజమహేంద్రవరం ప్రైవేటు హాస్పటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కోరుకొండ ఎస్సై కట్టా శారదా సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 18వ తేదీన జంబూపట్నం క్రాస్‌రోడ్డు సమీపంలోని గుర్రాల బొమ్మ సైట్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా స్కూటీపై వస్తున్న యువతిని ప్రసాద్ ఢీకొట్టాడు. ఈ ఘటనలో గాయపడిన యువతిని హాస్పిటల్‌కు తరలిస్తుండగా మృతి చెందింది. అపస్మారక స్థితిలో ఉన్న ప్రసాద్ బంధువుల సహకారంతో ప్రైవేటు హాస్పటల్లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

గ్యాస్ట్రో, లివర్ వ్యాధులపై అవగాహన

రాజమహేంద్రవరం రూరల్: ది ఏపీ స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ రూరల్ మండల సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. కేఎస్ఎల్ హాస్పిటల్ సహకారంతో స్థానిక ఆర్‌కే రెసిడెన్షియల్‌లో అధ్యక్షుడు తెల్లమేకల సూర్యకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లంక సత్యనారాయణ, గౌరవ సలహాదారుడు ఆకాశం గౌరీశ్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌కే ఇమామ్ పాల్గొన్నారు. కేఎస్ఎల్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కేఎస్ ధర్మతేజ మాట్లాడుతూ గ్యాస్ట్రో, లివర్ సంబంధించిన వ్యాధులపై బీఎంపీ సభ్యులకు అవగాహన కల్పించారు. లివర్, పెద్దపేగు క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం, గుండెనొప్పికి గ్యాస్ట్రిక్ నొప్పికి తేడాలను, గాల్ బ్లాడర్‌లో ఏర్పడే రాళ్ల వల్ల వచ్చే నొప్పి గురించి వివరించారు. ఆయా సమయంలో ఏవిధంగా ప్రథమ చికిత్స చేయాలో తెలిపారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కే సిద్ధూ, కోశాధికారి ఆర్.ఈశ్వర్ ప్రభు, ఉపాధ్యక్షులు వీవీ రమణ, బి.సరోజినీదేవి, సంయుక్త కార్యదర్శులు పి.వెంకటేశ్వరరావు, కె.నాగమణి పాల్గొన్నారు.

ఎన్‌సీబీసీ చైర్మన్‌ను కలిసిన పద్మలత


న్యూఢిల్లీలో ఎన్‌సీబీసీ చైర్మన్‌ను కలిసిన అనసూరి పద్మలత

రాజమహేంద్రవరం సిటీ: కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.రెండు లక్షల కోట్లకు పెంచాలని, బీసీలకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ పథకం దేశమంతటా అమలు చేయాలని వినతిపత్రం అందజేసినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ పద్మలత అనసూరి తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలోని ఎన్‌సీబీసీ క్యాంపు కార్యాలయంలో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్, మాజీ కేంద్ర మంత్రి హన్సరాజ్ గంగారామ్ అహిర్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యతో కలిసి ఆమె వినతిపత్రం అందజేశారు.

సుజలం.. సఫలం


ఓపీ టెర్రస్‌పై కొత్తగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకులు

- జీజీహెచ్‌లో తీరుతున్న తాగునీటి కష్టాలు
- 8 చోట్ల మంచినీటి కేంద్రాలు
- దాతల సహకారం, ప్రభుత్వ చొరవ

ఆరు నెలలుగా జీజీహెచ్‌లో నీటి వినియోగం (కోట్ల క్యూసెక్కులలో)

నవంబర్	2.5	ఫిబ్రవరి	2.8
డిసెంబర్	2.7	మార్చి	3
జనవరి	2.6	ఏప్రిల్	18

కాకినాడ క్రైం: ధర్మాసుపత్రి దాహం తీరుతోంది. రోగులు వారి బంధువులు, సిబ్బంది దాహార్తిని తీర్చేలా స్వచ్ఛమైన మంచినీటి వ్యవస్థ జీజీహెచ్‌లో అందుబాటులోకి వచ్చింది. గడచిన రెండేళ్లుగా అంచెలంచెలుగా తీసుకున్న చర్యలతో ఆసుపత్రిలో మంచినీటి కష్టాలు మటుమాయమయ్యాయి. గతంలో జీజీహెచ్‌లో మంచినీటికి కేవలం ప్లాంట్ల పైనే ఆధారపడేవారు. జీజీహెచ్‌లో రోగుల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యామ్నాయ నీటి వనరులు ఏర్పాటు చేయాలని నాటి కలెక్టర్లకు వివిధ స్వచ్ఛంద సంస్థలు పలుమార్లు విన్నవించాయి. రోగులూ అప్పటి సూపరింటెండ్లకు వినతిపత్రాలిచ్చే వారు. అయినప్పటికీ ఎటువంటి మార్పు రాలేదు. ఇదే అదనుగా జీజీహెచ్ ఆవరణలోని దుకాణాల్లో మంచినీటి సీసాలు, అందునా నాసిరకం సైతం విక్రయించి సొమ్ము చేసుకునేవి. ఉన్న మూడు ప్లాంట్ల వద్ద నీటి కోసం జనాలు గంటల తరబడి బారులు తీరేవారు. సిబ్బంది సైతం ఇంటి నుంచి తెచ్చుకున్న సీసా నీటితోనే తిరిగి వెళ్లే వరకూ గొంతు తడుపుకోవలసి వచ్చేది.

నేడు తీరిన సమస్య

ప్రభుత్వం, ప్రస్తుత అధికారుల చొరవ, దాతలు, రంగరాయ వైద్య కళాశాల (ఆర్ఎంసీ) పూర్వ విద్యార్థుల సహకారంతో జీజీహెచ్‌లో మంచినీటి సమస్య నేడు పూర్తిగా తీరింది. ఎక్కడికక్కడ బ్రాండెడ్ వాటర్ ప్యూరిఫయర్లు, వాటి నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. మొత్తం జీజీహెచ్‌లోని నీటి సరఫరా వ్యవస్థలను ఈ విభాగం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూస్తుంది. మంచినీరు చల్లనిదైనా, వేడిదైనా అడిగి మరీ పొందే సౌలభ్యం ఉంది. రూ.1 నామమాత్రపు రుసుముతోనో, అదీ లేకుండా పూర్తి ఉచితంగానే కావలసినంత నీరు తీసుకువెళ్లే సదుపాయం ఏర్పడింది. గతంలో మూడు మాత్రమే మంచినీటి కేంద్రాలు ఉండగా, నేడు ఆ సంఖ్య ఎనిమిదికి చేరింది. కీలకమైన వార్డుల వారీగా అదనపు వాటర్ ప్యూరిఫయర్లు ఏర్పాటు చేశారు. ప్రసూతి విభాగం ఎదురుగా ఎస్‌ఎఫ్‌సీఎల్ వాటర్ ప్లాంటు, సర్జికల్ బ్లాక్, మెడికల్ విభాగం ఎదురుగా కోరమండల్‌వి 2 ప్లాంటులు, క్యాజువాలిటీ, కార్డియాలజీ సమీపంలో, టీబీ వార్డు, ఎల్ఆర్, ఎస్ఆర్ఎంటీ వద్ద ఏర్పాటు చేసిన మంచినీటి కేంద్రాలు రోగుల దాహార్తిని తీరుస్తున్నాయి.

70 ట్యాంకులు

జీజీహెచ్‌లో నీటి సరఫరాను సుస్థిరం చేసేందుకు మొత్తం 70 వాటర్ ట్యాంకులు ఏర్పాటయ్యాయని వాటర్ సప్లయిస్ వర్క్‌షాప్ గ్రేడ్–2 మెకానిక్ కిలారి సురేంద్రరాజు తెలిపారు. ఉన్న 70 ట్యాంకుల్లో 68 ఓవర్ హెడ్ ట్యాంకులు కాగా, మిగిలిన రెండు 10 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన సిమెంటు, ఇనుప వాటర్ ట్యాంకులు. జీజీహెచ్‌లో నాణ్యమైన మంచినీటిని ఎటువంటి ఆటంకమూ లేకుండా అందించేందుకు మూడు నెలల వ్యవధిలో 32 పాత ట్యాంకుల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశామని సురేంద్ర తెలిపారు. సర్జికల్, మెడికల్, ఓపీ టెర్రస్, క్యాజువాలిటీలపై పాతవాటి స్థానంలో 2 వేల కిలోలీటర్ల సామర్థ్యంతో కొత్త ట్యాంకులు ఏర్పాటు చేశామని చెప్పారు.

కొత్త పైపులైన్లు

జీజీహెచ్‌లో మంచినీటి సరఫరాకు ప్రస్తుతం ఉన్న పాత జీఐ పైపులైన్లు తుప్పు పట్టి భూమి లోపలే పగిలిపోతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు యూపీవీసీ పైపులైన్ల నిర్మాణం జరుగుతోందని ఆర్ఎంఓ డాక్టర్ రాహుల్ తెలిపారు. వీటిని గోడల్లో ఏర్పాటు చేస్తారని, దీనివల్ల లీకేజీని తక్షణమే గుర్తించవచ్చని చెప్పారు. ప్రతి మూడు నెలలకోసారి ట్యాంకులన్నింటినీ శుభ్రం చేయిస్తున్నామన్నారు. భారీ సామర్థ్యం ఉన్న సిమెంటు, ఇనుప ట్యాంకుల్లో కోయాగ్లేషన్ బాల్స్ వేసి, నీటి శుద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జీజీహెచ్ మంచినీటి వ్యవస్థ నిర్వహణకు గ్రేడ్–2 మెకానిక్ ఆధ్వర్యాన ఐదుగురు సిబ్బందితో కూడిన ప్లంబింగ్ సిబ్బంది పని చేస్తున్నారని చెప్పారు. వీరికి అదనంగా పారిశుధ్య విభాగం తోడ్పాటునందిస్తోందని తెలిపారు.

దాతలు సహకరిస్తే మరింత మెరుగ్గా..



జీజీహెచ్‌లో మంచినీటి సదుపాయాల్ని మెరుగుపరిచేందుకు చేసిన అన్ని ప్రయత్నాలూ సఫలమయ్యాయి. ప్రతి వార్డుకూ మంచినీటి సరఫరాను అనుసంధానం చేయాలని భావిస్తున్నాం. దాతలు సహకరిస్తే మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

– డాక్టర్ హేమలతాదేవి, సూపరింటెండెంట్, జీజీహెచ్, కాకినాడ


జీజీహెచ్‌లో కన్సీల్డ్ లైనింగ్ ద్వారా గోడల్లో నీటి పైప్‌లైన్ల నిర్మాణం


కార్డియాలజీ వార్డు వద్ద ప్యూరిఫయర్ నుంచి మంచినీరు పట్టుకుంటున్న రోగి బంధువు

ఆరు రెట్లు అధికంగా వినియోగం

ప్రతి నెలా మంచినీటి సరఫరాపై జీజీహెచ్‌లో ప్రత్యేక గణాంకాలు ఉంటాయి. వీటి ప్రకారం భవిష్యత్ నీటి అవసరాలపై మున్సిపల్ విభాగం ముందుగానే ఓ అంచనాకు వచ్చి, తగిన చర్యలు చేపడుతుంది. గత నెలలో ఎప్పుడూ లేని విధంగా ఒకేసారి ఆరు రెట్లు అధికంగా నీటి వినియోగం జరిగింది. దీనిపై కొద్ది రోజుల క్రితం పరిశీలనకు వచ్చిన మున్సిపల్ నిపుణుల బృందం.. వేసవి తాపం, చలివేంద్రాల నిర్వహణ, అన్ని విభాగాల్లోకీ ఎటువంటి లోటూ లేకుండా నీరు చేరడమే నీటి వినియోగం పెరుగుదలకు కారణమని గుర్తించింది.

ఎస్‌టీపీ ఏర్పాటుకు ప్రణాళికలు

మరోపక్క జీజీహెచ్‌లో సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ) ఏర్పాటుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మంచినీటి కేంద్రాలు సహా వివిధ ప్రాంతాల నుంచి వృథా పోతున్న వ్యర్థ జలాన్ని ఈ ప్లాంట్‌లో ప్రాసెస్ చేసి, మరుగుదొడ్లకు, మొక్కల పెంపకానికి వినియోగిస్తారు. ఈ ప్రాజెక్టును ఏపీఎంఎస్ఐడీసీ చేపట్టనుంది.

యువరాజారెడ్డికి పురస్కారం


జి.మామిడాడలో యువరాజారెడ్డిని సత్కరిస్తున్న క్లబ్ ప్రతినిధులు

పెదపూడి: జి.మామిడాడకు చెందిన లయన్స్ క్లబ్ కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయుడు ద్వారంపూడి యువరాజారెడ్డికి రాష్ట్ర స్థాయిలో 316 మల్టిపుల్ లయన్స్ క్లబ్‌ల ఉత్తమ కార్యదర్శిగా అవార్డు లభించింది. ఈ మేరకు సోమవారం జి.మామిడాడలో ఆయన వివరాలు వెల్లడించారు. యువరాజారెడ్డిని క్లబ్ అధ్యక్షుడు ద్వారంపూడి వెంకటరెడ్డి, సీనియర్ సభ్యులు రాజారెడ్డి, ఆర్ఏఆర్‌కే చౌదరి తదితరులు శాలువా కప్పి సత్కరించారు. ఆయనకు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు.

మూడు తాటాకిళ్లు దగ్ధం

రౌతులపూడి: స్థానిక ఎస్సీపేటలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో మూడు తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ ప్రమాదంలో కొప్పాల రావయమ్మ, కొప్పాల శ్రీను, బీజా సత్తిబాబు, దమ్ము కిశోర్‌లకు చెందిన ఇళ్లు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో దుస్తులు, ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు, వంట సామగ్రి తదితర పలు విలువైన వస్తువులు కాలిబూడిదయ్యాయని వాపోయారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న వీఆర్‌ఓ ప్రమాదస్థలానికి వచ్చినష్టాన్ని అంచనా వేశారు. నివేదికను తహసీల్దారుకు అందజేస్తామన్నారు. అగ్నిప్రమాద బాధితులను సోమవారం ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పరామర్శించారు. ప్రమాదస్థలానికి వచ్చిన బాధితులకు జరిగిన నష్టాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నుంచి అన్ని సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు వాసిరెడ్డి భాస్కరబాబు,పులిమడు, జిగిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

'చంద్రఖని పాస్ ట్రెక్కింగ్ అనుభూతులు' పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వాకర్స్ ప్రతినిధులు

అమలాపురం టౌన్: తొలిసారిగా మనిషి మౌంట్ ఎవరెస్ట్ శిఖరం ఎక్కిన మే 29వ తేదీన మౌంట్ ఎవరెస్ట్ డేగా ఏటా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని అమలాపురానికి చెందిన పర్వతారోహకుడు, వాకర్స్ క్లబ్ కార్యదర్శి పుత్సా కృష్ణ కామేశ్వర్ అన్నారు. ఎవరెస్ట్ డేను పురస్కరించుకుని స్థానిక శ్రీకళాగ్రాండ్‌లో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో కృష్ణ కామేశ్వర్ మాట్లాడారు. కృష్ణ కామేశ్వర్ తన పర్వతారోహణ అనుభవాలతో రాసిన 'చంద్రఖని పాస్ ట్రెక్కింగ్ అనుభూతులు' అనే పుస్తకాన్ని వాకర్స్ ఏరియా కో ఆర్డినేటర్ పచ్చిగోళ్ల శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఏడు సార్లు హిమాలయ పర్వతాన్ని అధిరోహించిన మన కోనసీమ వాసి కృష్ణ కామేశ్వర్ తన అనుభవాలతో విడుదల చేసిన ఈ పుస్తకం ఔత్సాహిక పర్వతారోహకులకు మార్గ దర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. హిమాలయ పర్వతాల్లో చంద్రఖని అనే పర్వతాన్ని ట్రెక్కింగ్ చేసి ఎన్నో అనుభూతులను, అనుభవాన్ని సంపాదించానని తెలిపారు. స్థానిక వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు యర్రమిల్లి సత్యనారాయణమూర్తి, వాకర్స్ జిల్లా డిప్యూటీ గవర్నర్ సప్పా నాగేశ్వరరావు, ఏరియా కో ఆర్డినేటర్ తేతల సత్యనారాణరెడ్డి, రంకిరెడ్డి కాశీ విశ్వనాథ్, పచ్చిగోళ్ల రాజా కృష్ణ కామేశ్వర్‌ను అభినందించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


కార్యక్రమానికి తరలివచ్చిన పూర్వ విద్యార్థులు

కడియం: స్థానిక హైస్కూల్లో 2001 –02లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు 21 ఏళ్ల తర్వాత సోమవారం అదే పాఠశాలలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. తోటి వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. దాదాపు 80 మంది విద్యార్థులు కుటుంబాలతో తరలివచ్చి ఆనందంగా గడిపారు. సమ్మేళనానికి కృషి చేసిన మిత్రులు ఎం.సురేష్, చంద్రశేఖర్, కాళ్ల శ్రీను, చల్లా వీరబాబు, షేక్ వలీ, వనుం గంగా భవానీ, మానస, చిక్కాల జ్యోతి, విశాలాక్షిని అభినందించారు.

చంద్రబాబు మరోసారి వంచనకు యత్నం


కొవ్వూరు మండలం ఐ.పంగిడిలో కేక్ కట్ చేస్తున్న హోమ్ మంత్రి తానేటి వనిత

భారీ ర్యాలీలో హోం మంత్రి తానేటి వనిత ధ్వజం

కొవ్వూరు: చంద్రబాబు ప్రజలను మరోసారి మభ్యపెట్టి మాయ చేయాలని చూస్తున్నారని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఐ.పంగిడి నుంచి మోటారు సైకిల్ ,కార్లతో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. తొలుత ఐ.పంగిడి లో మంత్రి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ప్రధాన కూడలిలో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98.5శాతం అమలు చేసిందన్నారు. చంద్రబాబుది మ్యానిఫెస్టో కాదని,మాయ ఫెస్టో అని విమర్శించారు. వర్షం కురుస్తున్నప్పటికీ కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో ర్యాలీలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు .రానున్న ఎన్నికల్లోను ఇదే ఉత్సాహంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ పనితీరు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఐ.పంగిడి నుంచి ప్రారంభమైన ర్యాలీ ధర్మ వరం, పెనకనమెట్ట మీదుగా దొమ్మేరు చేరుకుంది.అక్కడి నుంచి కొవ్వూరులోని క్యాంపు కార్యాలయానికి చేరుకుంది. కార్యకర్తలు భారీ ఎత్తున బాణాసంచా కాల్చుతూ పార్టీ జెండాలు చేతపట్టి ముందుకు కదిలారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్.రాజీవ్ కృష్ణ, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చొటుపల్లి వీరన్న, ఎంపీపీలు కాకర్ల నారాయుడు, జొన్నకూటి పోసిరాజు, మట్టా వీరా స్వామి, మునిసిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి,పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, ఆత్మ చైర్మన్ గంగ్రోతు సురేంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా లోవ జీర్ణోద్ధరణ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు

చీర, సారెలను సమర్పించిన మూడు గ్రామాల భక్తులు


లోవ తలుపులమ్మతల్లికి పిండివంటలతో చీర, సారెలను తీసుకువెళుతున్న లోవకొత్తూరు, సీతయ్యపేట, కొత్త వెలంపేట గ్రామస్తులు


చండీహోమం నిర్వహిస్తున్న వేదపండితులు, రుత్వికులు

తుని రూరల్: తలుపులమ్మ అమ్మవారి లోవదేవస్థానంలో జీర్ణోద్ధరణ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు మూడవ రోజు ఘనంగా జరిగాయి. రూ.ఏడు కోట్లతో అమ్మవారి ప్రధాన గర్భాలయం, ఐదు అంతస్తుల మహామండపం జీర్ణోద్ధరణ పనులు, తొమ్మిది అంతస్తుల రాజగోపురం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. జీర్ణోద్ధరణ ఉత్సవాల్లో భాగంగా సోమవారం వేదపండితులు, రుత్వికులు, ప్రధాన అర్చకులు, అర్చకులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాతఃకాల మంటప ఆరాధనలు, యాగశాలా సంస్కారములు, ప్రతిష్ఠాంగా హోమాలు, చతుర్వేద, చండీ పారాయణాలు, చండీ హోమం, పూర్ణాహుతి, విశేషా అధివాసములు, నీరాజన పుష్పములు నిర్వహించారు. కార్యనిర్వహణ అధికారి పెన్మెత్స విశ్వనాథరాజు, చైర్మన్ గొర్లి అచ్చియ్యనాయుడు, ధర్మకర్తలు పర్యవేక్షణలో మహోత్సవాలు కొనసాగుతున్నాయి. చీర, సారెలను సమర్పించిన మూడు గ్రామాల భక్తులు : లోవ దేవస్థానానికి సమీపంలో ఉన్న లోవకొత్తూరు, సీతయ్యపేట, కొత్త వెలంపేట గ్రామస్తులు తలుపులమ్మ అమ్మవారికి పిండివంటలతో చీర, సారెలను సమర్పించారు. మాజీ చైర్మన్ దూలం మాణిక్యం, లోవకొత్తూరు సర్పంచ్ లంక వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు జి.పద్మ, ధర్మకర్త పలివెల చిట్టిబాబు ఆధ్వర్యంలో వందలాది మంది మహిళలు పిండివంటలతో మేళతాళాలు, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా లోవకు చేరుకున్నారు. అమ్మవారిని దర్శించి, పుట్టింటి సారెను సమర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు లంక కృపానందం, వంగలపూడి నాగేశ్వరరావు, జీ.అప్పారావు, బసనబోయిన లోవరాజు, బొట్ట గంగరాజు, బసనబోయిన దొరబాబు, బర్ల తాతబాబు, సిరిపురపు శంకర్, రొంగల చంటి తదితరులు పాల్గొన్నారు.

రెజ్లర్ల అరెస్టును ఖండిస్తూ ర్యాలీ

ప్రకాశం నగర్: మహిళా రెజ్లర్లను వేధింపులకు గురిచేసిన డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించి అరెస్టు చేయాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన మహిళా రెజ్లర్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఐద్వా, ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బైపాస్ రోడ్డులో ర్యాలీ చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పి.తులసి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.రాజా, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీమణి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజులోవ మాట్లాడుతూ రెజ్లర్లు తమకు న్యాయం చేయాలని, రక్షణ కల్పించాలని దాదాపు 40 రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళన చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు.

ఏలేరులో 76.60 మీటర్ల నీటి నిల్వలు


ఏలేరులో ప్రస్తుత నీటినిల్వలు

ఏలేశ్వరం: వేసవితాపం ఎక్కువగా ఉండడంతో ఏలేరు ప్రాజెక్టులో సోమవారం నాటికి నీటినిల్వలు తగ్గుముఖం పట్టాయి. గత కొన్ని రోజులుగా ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో అడపాదడపా వర్షాలు పడుతున్నా ఎండతీవ్రతకు నీటినిల్వలు తగ్గుతున్నాయి. దిగువ ప్రాంతంలో రబీ సాగు పూర్తికావడంతో నీటి సరఫరా నిలిపివేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో రూ.86.56 మీటర్లకు 76.60 మీటర్లు, 24.11 టీఎంసీలకు 9.80 టీఎంసీల నీటినిల్వలు ఉన్నాయి. దీంతో ప్రాజెక్టు దిగువ ఆయకట్టు, తిమ్మరాజుచెరువు, పంపాకు నీటినిల్వలు నిలిపివేశారు. విశాఖకు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

ఖరీఫ్‌కు ముందస్తుగా సాగునీరు

- జూన్ 1వ తేదీ ఉదయం విడుదల
- బ్యారేజీ కేంద్రంగా కార్యక్రమం
- జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో నిర్ణయం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత. చిత్రంలో మంత్రులు వేణు, తానేటి వనిత, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, జేడీ తేజ్‌భరత్ తదితరులు

సాక్షి, రాజమహేంద్రవరం: ఖరీఫ్ సాగుకు ముందస్తుగా సాగునీరు అందించేందుకు మార్గం సుగమమైంది. గత ఏడాది తరహాలోనే జూన్ 1న ఉదయం 10 గంటలకు గోదావరి డెల్టా సిస్టం ప్రధాన కాలువలకు సాగునీరు విడుదల చేందుకు ముహూర్తం ఖరారైంది. ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి కార్యక్రమం నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు కలెక్టరేట్‌లోని సోమవారం కలెక్టర్ కె.మాధవీలత ఆధ్వర్యంలో నిర్వహించిన నీటి పారుదల సలహా మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ముందస్తు నీటి విడుదలకు ఆద్యుడైన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సమావేశంలో ధన్యవాద తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, జేసీ ఎస్.తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్, ఇరిగేషన్ ఎస్‌ఈ జీ.శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు ముందస్తుగా నీటి విడుదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డే ఆద్యుడు అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన వేణు అన్నారు. ఆయన నిర్ణయం మేరకే జూన్ 1 నుంచి నీటిని విడుదల చేస్తున్నామన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు, రైతులు సమన్వయంతో వ్యవహరించి నాట్లు వేసే ప్రక్రియ చేపట్టాలన్నారు. ప్రతేక యాప్ ద్వారా క్షేత్ర స్థాయిలో నాట్ల ప్రక్రియ పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. నీటి విడుదల విషయంలో గతంలో ఎదుర్కొన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని హోం మంత్రి తానేటి వనిత సూచించారు. ఏ ప్రాంతానికి ఏ రోజు నీటిని విడుదల చేస్తామన్న సమాచారం ఆర్బీకేల ద్వారా రైతులకు తెలిసేలా చూడాలన్నారు. గత ఖరీఫ్ సీజన్లో తీసుకున్న నిర్ణయం వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా చూశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లో వివిధ తేదీల్లో సాగునీటి విడుదల చేస్తున్నామని కలెక్టర్ మాధవీలత చెప్పారు. మండల స్థాయిలో వ్యవసాయ మండలి సామావేశం ఏర్పాటు చేసి పంటల సాగుకు ఏ రోజు అనుకూలమైందో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. చాగల్నాడు లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఉన్న 6,240 ఎకరాల ఆయకట్టుకు జూన్ 15 నాటికి నీటి విడుదల చేయాలన్నారు. జూన్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు నీటిని విడుదల చేస్తామన్నారు.

నీటి విడుదల ఇలా...

జూన్ 1వ తేదీ గోదావరి డెల్టా సిస్టం

- 7న వెంకటనగరం పంపింగ్ స్కీం(పాతది)
- 12న కొవ్వాడ కాలువ రిజర్వాయర్ ప్రాజెక్టు(మీడియం)
- 14న తొర్రిగెడ్డ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం
- 15న చాగల్నాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్
- 22న పీబీఎల్‌ఎమ్ సర్కిల్, తుని పరిధిలో ప్రాజెక్టుల నికర ఆయకట్టుకు నీటిని విడుదల చేయనున్నారు. పుష్కర ఎత్తిపోతల పథకానికి సైతం విడుదల చేయనున్నారు.
- 25న ఏలూరు ఇరిగేషన్ సర్కిల్ పరిధిలోని ఎర్రకాలువ రిజర్వాయర్ ప్రాజెక్టు.
- జూలై 1న ముసురుమిల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు (మీడియం), జె.వి.ఆర్.కె. సూరంపాలెం రిజర్వాయర్ తదితర స్కీంలకు నీటిని విడుదల చేయనున్నారు.


సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ

మంగళవారం । 30 । మే । 2023



రూ.1,01,116 విరాళం

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన పథకానికి భీమవరానికి చెందిన పెరుమల్ల నాగవెంకట సత్యనారాయణమూర్తి దంపతులు రూ.1,01,116 విరాళం అందించారు.



మిగులు జలాల విడుదల

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి సోమవారం 10,677 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి వదిలారు. బ్యారేజీ వద్ద నీటి మట్టం 10.85 అడుగులకు చేరింది.

గరిష్టం/కనిష్టం 41.3°/23.0°

	గరిష్టం	కనిష్టం
రాజమహేంద్రవరం	37.0	26.0
కాకినాడ	35.4	23.9
అమలాపురం	41.3	28.0

న్యూస్‌రీల్

ముగిసిన లక్ష గో పిడకల యాగం



పూజ చేస్తున్న ట్రస్టీల చైర్మన్లు బాబి, కిరణ్‌శర్మ, భక్తులు

అమలాపురం టౌన్: స్థానిక ఎర్ర వంతెన వద్ద గల శ్రీ వేద మాత గాయత్రి దివ్య భవ్య సాధన మందిరం, గీతాశ్రమంలో ఈ నెల 23వ తేదీ నుంచి జరుగుతున్న శ్రీసురభి-గోరక్ష దీక్షా (లక్ష గో పిడకలతో) యాగం సోమవారం రాత్రి పూర్ణాహుతితో ముగిసింది. ఈ యాగంలో లక్ష గో పిడకలను జ్వలింప చేశారు. ఈ యాగానికి సంబంధించిన పూజల కొనసాగింపుగా మంగళ వారం జరిగే వేద మాత గాయత్రి పుట్టిన రోజు పర్వదినాన్ని కూడా అంతే వైభవంగా నిర్వహిం చేందుకు ఆ దివ్య భవ్య సాధన మందిర ట్రస్ట్ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా 1,008 మామిడి పండ్లతో అమ్మవారికి అభిషేకం చేయ నున్నట్లు ఆ ట్రస్ట్ చైర్మన్ ఆకుల బాబి తెలిపారు. హైదరాబాద్ మహీ వారాహ ట్రస్ట్ చైర్మన్ కుం దుర్తి మహీ కిరణ్‌శర్మ పర్యవేక్షణలో ఈ యాగం పూర్తయింది. ముగింపు సందర్భంగా గీతాశ్ర మంలో గల గోశాలలో గోవులకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అమలాపురానికి చెందిన పది మంది పిల్లలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.

వెబ్ కౌన్సెలింగ్‌కు 15 మంది

అయినవిల్లి: పాలిసెట్‌కు సంబంధించి ముక్తే శ్వరం వైఈఎస్ అండ్ బీఆర్ఎం పాలిటెక్నికల్ కళాశాలలో సోమవారం ఒకటో ర్యాంకు నుంచి 12,000 ర్యాంకు వరకూ వెబ్ కౌన్సిలింగ్ నిర్వ హించారు. ఈ కౌన్సెలింగ్ విద్యార్థులు సర్టిఫికె ట్లతో హాజరయినట్లు కళాశాల డైరెక్టర్ వై.కుమారస్వామి తెలిపారు.

2న మెగా జాబ్‌మేళా

అమలాపురం రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూన్ 2వ తేదీన ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తునట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. జాబ్‌మేళాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం కలె క్టరేట్‌లో కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆవిష్కరిం చారు. ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 14 కంపెనీలు పాల్గొంటాయని, సుమారు 1,150 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. డీఆర్వో సత్తిబాబు, డీఆర్‌డీఏ పీడీ శివశంకర్, ఏపీడీ జిల్లా ఏపీఎస్ఎస్‌డీసీ డీఎస్‌డీ వో లోకమాన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ నాగబాబు, వికాస మేనేజర్ రమేష్, జిల్లా ఎంప్లాయిబిలిటీ ఆఫీసర్ ముక్తేష్ పాల్గొన్నారు. వివరాలకు 9948404165, 9603161039 నంబర్లలో సం ప్రదించాల్సిందిగా కోరారు.

అధికారులు రెడ్‌క్రాస్ సభ్యులు కావాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

అమలాపురం రూరల్: తుపాను, ప్రకృతి వైపరీ త్యాల సమయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సహాయ సహకారాలు అందిస్తోందని ప్రభుత్వ అధికారులందరూ రెడ్‌క్రాస్ సంస్థలో సభ్యత్వం కలిగి ఉండాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. సోమవారం కలెక్టరేట్ నుంచి జేసీ ధ్యానచంద్ర, డీఆర్‌ఓ సీహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల అధికా రులతో భూ రక్ష రీ సర్వే, గృహ నిర్మాణాలు, పీఎం జెఏవై కార్డుల ఈ కేవైసీ ప్రక్రియ, 5 సంవ త్సరాల లోపు పిల్లల ఆధార్ డాక్యుమెంటేషన్, టూరిజం, సీసీఆర్‌సీ కార్డులు, అగ్రికల్చర్, ఆయు ష్మాన్ భారత్, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో వ్యత్యా సాపై సమీక్ష నిర్వహిచారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ అధికారులు వీలైనంత మం ది రెడ్‌క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందేలా చూడాలన్నారు. 5 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలు ఆధార్ కార్డులు నమోదు చేసుకునేలా వారి తల్లిదండ్రులను ప్రోత్సహించాలని సంబం ధిత అధికారులకు సూచించారు. జగనన్న కాలనీ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరు కోవాలంటే కచ్చితమైన డేటా అవసరమని, సచి వాలయ సిబ్బంది వలంటీర్ల సహాయంతో డేటా సేకరించి సంబంధిత అప్లికేషన్లలో అప్డేట్ చేయా లన్నారు. జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర మాట్లా డుతూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష -రీ సర్వేకి సంబంధించి నిర్దేశించిన సమ యంలో గ్రౌండ్ టూతింగ్ పూర్తి చేసి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా గృహ నిర్మాణ సంస్థ ఇంజినీర్ సీహెచ్ బాబూరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ చంటిబాబు, ఏడీ సర్వే గోపాలకృష్ణ, పశుసంవర్ధక శాఖ జేడీ జైపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రైతు భరోసా సొమ్ముల చెక్ అందజేస్తున్న జేసీ ధ్యానచంద్ర (ఫైల్)



కొత్తపేట మండలం వాడపాలెంలో రైతు భరోసా కేంద్రం

నవరత్న ఖచిత సంక్షేమం

- వైఎస్సార్ సీపీ పాలనకు నాలుగేళ్లు
- అర్హులందరికీ ప్రయోజనాలు
- కొత్త వ్యవస్థలతో జనం అవస్థలకు చెక్

సాక్షి అమలాపురం: నాలుగేళ్ల క్రితం ఎన్నికల్లో గెలుపు ఒక సంచలనం. నాలుగేళ్లుగా పరిపాలన మరో సం చలనం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలే కాకుండా మరి కొన్ని కొత్త పథకాలతో ప్రజలకు సంక్షేమాన్ని అంది స్తున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. మ్యానిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి ప్రతీ హామీ నెరవేరుస్తూ పేదలు, మధ్య తరగతి ప్రజల ఆశలకు అనుగుణంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోంది. మరోవైపు రహదారులు, భవ నాలు, భారీ వంతెనల నిర్మాణాలతో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతోంది. రైతుకు సాగు భరోసా... పేదలకు గూడు కల్పించడం.. మహిళకు ఆర్థిక చేయూత.. నేతన్న, మత్స్యకారులకు అండగా ఎన్నో పథకాలు అమలవుతున్నాయి. అన్నింటికీ అర్హతే ప్రామాణికంగా.. కులమతాలు చూడకుండా.. ప్రత్య ర్థి పార్టీ వారైనా సరే.. లబ్ధి చేయాల్సిందే అన్నట్టుగా జగన్ పాలన సాగుతోందని సామాన్యులు, నిరుపేదలు బహిరంగంగా కితాబునిస్తున్నారు. సీఎంగా జగన్ పాలన ఆరంభమై నాలుగేళ్లు కావస్తున్న సందర్భంగా ప్రత్యేక కథనం..

చేరువైన పాలన

పల్లెలు, పట్టణాలు, నగరాలు గడపల వద్దకే పాలన వచ్చింది. కళ్ల ముందే సచివాలయ వ్యవస్థ ఏర్పడిం ది. రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బీకే), హెల్త్ క్లిని క్‌లు, బల్క్‌మిల్క్ యూనిట్లు, డిజిటల్ లైబ్రరీలు... ఇలా పట్టణ, పల్లెల్లో సరికొత్త వ్యవస్థలు ఏర్పడుతు న్నాయి. కొత్త భవనాలు నిర్మాణమవుతున్నాయి. చిన్న చిన్న పనులకు మైళ్ల కొద్దీ వెళ్లాల్సిన అవసరం లేదు. కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు.. అధికా రుల చల్లని చూపు కోసం గంటల పాటు నిరీక్షణలు లేవు. వ్యయ ప్రయాసలు లేవు. గ్రామాల్లో పాలన దగ్గరకు రావడమే కాదు.. కొత్త జిల్లాల ఏర్పాటుతో కలెక్టరేట్‌కు వెళ్లే దూరమే సగానికి సగం తగ్గిపోయిం ది. కలెక్టరేట్ చేరువ కావడం, జిల్లా కార్యాలయాలు అందుబాటులోకి రావడంతో సమస్యలు వేగంగా పరిష్కారమవుతున్నాయి.

గ్రామాల్లో ఇలా..

ప్రభుత్వ భవనాలు	నిర్మాణ లక్ష్యం	నిర్మాణం పూర్తయినవి	నిర్మాణ దశలో ఉన్నవి
గ్రామ సచివాలయాలు	437	189	248
రైతు భరోసా కేంద్రాలు	377	63	316
హెల్త్ క్లినిక్‌లు	296	35	247
బల్క్‌మిల్క్ యూనిట్లు	64	1	54
డిజిటల్ లైబ్రరీలు	48	–	21

సచివాలయ వ్యవస్థ ఇలా..

గ్రామ సచివాలయాలు	467
సిబ్బంది	4,112
వలంటీర్లు	8,705
పట్టణాల్లో వార్డు సచివాలయాలు	48
సిబ్బంది	411
వలంటీర్లు	918



కలెక్టరేట్

- నాడు-నేడు ఉమ్మడి జిల్లాలో 1,341 పాఠశాల లను సుమారు రూ.400 కోట్లు కేటాయించారు. రెండవ దశ కోనసీమ జిల్లాలో 772 పాఠశాలను రూ.257 కోట్లతో సమూలంగా మార్పులు చేశారు.

తలుపు తడుతున్న సంక్షేమం

సంక్షేమం ఇంటి తలుపు తడుతోంది. ప్రభుత్వం పథ కాలు పొందే అర్హత ఉంటే చాలు. ఇంటి వద్దకు వచ్చిన వలంటీర్‌కు దరఖాస్తు ఇస్తే సరిపోతోంది. అన్ని అనుమతులు ఆగమేఘాల మీద వస్తున్నాయి. పింఛన్, రేషన్ కార్డు, అమ్మ ఒడి, నేతన్న నేస్తం.. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రయోజనం పొందని సామాజికవర్గం, లబ్ధి పొందని పేదల ఇల్లంటూ లేదు. ఒక్కొక్క కుటుంబానికి వివిధ పథకాల ద్వారా ఏడాదికి రూ.లక్షకు పైగా లబ్ధి చేకూరుతోంది.

- జిల్లాలో పట్టణాలు, 22 మండలాల్లో కలిపి 23,944 పేదలకు ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలి విడతగా 8,620 నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు దగ్గరలో ఉన్నారు.

రైతుకు సాగు భరోసా

ఆర్‌బీకే వ్యవస్థ ద్వారా రైతులకు విస్తృత ప్రయోజ నాలందుతున్నాయి. కల్తీ లేని ఎరువులు, పురుగు మందులు, విత్తనాలందుతున్నాయి. ధాన్యం కొను గోలు వీటి ద్వారా చేపట్టడంతో కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) అందుతోంది. గ్రామంలో ఆర్‌బీకేలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, లేదా హార్టీకల్చర్ అసి స్టెంట్, ఐదారు ఆర్‌బీకేలకు కలిపి ఒక విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ అందుబాటులోకి వచ్చారు.

- జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, పీఎం కిసాన్ నిధులను తొలి దఫాగా 1,16,733 మంది రైతుల ఖాతాలో రూ.121.29 కోట్లు జమ కానుంది. పంట నష్టపోయిన రైతులకు రెండు, మూడు నెలలకే నష్టపరిహారం అందుతోంది.

వివిధ పథకాలతో కుటుంబానికి ఆర్థిక భరోసా



జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల పాలనలో జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, చేదోడు, జగనన్న చేయూత, పథకాల ద్వారా మా కుటుంబానికి రూ.3 లక్ష లకు పైగా లబ్ధి చేకూరింది. గత ప్రభుత్వాల ద్వారా ఇంత లబ్ధిని ఎప్పుడూ పొందలేదు.

– పెచ్చెట్టి ఆదిలక్ష్మి, దేవగుప్తం, అల్లవరం మండలం

ఊరిలోనే అన్ని పనులు



రేషన్ కార్డు, పింఛన్, ఇతర ఎటువంటి అవసరాల కోస మైనా దరఖాస్తు చేయాల్సి వస్తే మండలం కేంద్రం వెళ్లా ల్సిన పని లేదు. స్థానికంగానే సచివాలయం వద్ద అన్ని పనులు జరిగిపోతు న్నాయి. వలంటీర్లు ఇంటి వద్దకు వచ్చి మా వివరాలు తీసుకుని వెళ్లి పనులు చేస్తున్నారు.

– పితాని కనకదుర్గ, ఆదుర్రు, మామిడికుదురు మండలం.

అన్ని విధాలుగా భరోసా ఇస్తున్నారు



ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు చేయడం వల్ల కనీస మద్దతు ధరకు భరోసా వచ్చింది. క్రమం తప్పకుండా రైతు భరోసా ఇస్తున్నారు. పంట నష్టపోతే రెండు, మూడు నెలలకే పరి హారం అందుతోంది. రైతును అన్ని విధాలు గానూ ఈ ప్రభుత్వం ఆదుకుంటోంది.

– వాసంశెట్టి సాయిరాం బాబు, తాతపూడి, కపిలేశ్వరపురం మండలం

వినతుల పరిష్కారంపై దృష్టి

- కలెక్టర్ హిమాన్షు శుక్లా
- స్పందనకు 150 అర్జీలు

అమలాపురం రూరల్: అర్జీలు రీ ఓపెన్ కు ఆస్కారం లేని రీతిలో పరిష్కారం చూపాలి, విన తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, సంతృ ప్తికరమైన పరిష్కారం చూపాలని జిలకలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్‌లో స్పందన హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబుతో కలసి స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ వినతుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేం దుకు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గం టల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరిం చడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరస్క రించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో 150 మంది అర్జీదారులు రెవెన్యూ, హౌసింగ్, ఆర్ అండ్ బీ,ఇరిగేషన్, ఎక్సైజ్, బీఆర్‌డీ ఏ, పంచాయతీరాజ్, పోలీసు, డీసీహెచ్ ఎస్, వైద్య, ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, పింఛన్లు, రేషన్ కార్డులు, వికలాంగులు తదితర శాఖలకు సంబం ధించి దరఖాస్తులు అందజేశారు. సమస్యలను వెం టనే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదే శాలు జారీ చేశారు.



దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేసిన కలెక్టర్ హిమాన్షు శుక్లా



అర్జీదారులు అందించిన ఫిర్యాదు పత్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీధర్

ట్రై సైకిళ్ల అందజేత

ఈ రోజు స్పందన కార్యక్రమంలో అర్జీలు పెట్టు కున్న రామచంద్రపురం మండలం కందుల పాలెం గ్రామానికి చెందిన దంగేటి సత్యనా రాయణ, సఖినేటిపల్లి మండలం పల్లిపాలేనికి చెందిన మరియమ్మ, మామిడికుదురు మండలం కారవాక గ్రామానికి చెందిన కె.పోలేరమ్మ, సఖినే టిపల్లి మండలం లాకుపేటకు చెందిన ఆకుల బేబీ వెంకటలక్ష్మి, మల్కిపురం మండలం విశ్వేశ్వ రపురం గ్రామానికి చెందిన సరెళ్ళ జ్యోతికుమారి లకు ట్రై సైకిళ్లను కలెక్టర్ పంపిణీ చేశారు. అమ లాపురం మండలం ఇమ్మిడివరప్పాడు గ్రామా నికి చెందిన కారెం నరసింహమూర్తికి వీల్ చైర్‌ను కలెక్టర్ అందజేశారు. ఒక్కొక్క వీల్ చైర్, ట్రై సైకిల్ ఖరీదు రూ.8,000. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ సత్యవాణి డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ శివశంకరప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి దుర్గారావు దొర, డీపీవో మధుసూదన్, వ్యవసాయశాఖ జేడీ కాకి నాగేశ్వరరావు, పౌరస రఫరాలశాఖ డీఎం సాగర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు స్పందనకు 28 అర్జీలు

అమలాపురం టౌన్: స్థానిక జిల్లా ఎస్పీ కార్యాల యంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక- స్పందన కార్యక్రమానికి 28 అర్జీలు వచ్చాయి. ఎస్పీ సుసరావు శ్రీధర్, ఏఎస్పీ ఎస్.ఖాదర్ బాషాలు నిర్వహించిన ఈ స్పందన కార్యక్రమానికి పలువురు ఫిర్యాదుదా రులు కుటుంబ సమేతంగా వచ్చి తమ ఆస్తి వివాదాలు, కుటుంబ సమస్యలపై చెప్పుకు న్నారు. ఎస్పీ శ్రీధర్ కొన్ని అర్జీలపై తక్షణమే స్పందించి ఆయా పోలీసు స్టేషన్ల ఎస్సైలతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఎస్పీ కార్యాలయ ఎస్బీ సీఐ కోలా రజనీకుమార్ స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

చంద్రబాబుది వ్యూహాత్మక ద్రోహం

- మహానాడు వేదికగా మాయ హామీలు
- ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు



అమలాపురం టౌన్: భవితకు భరోసా పేరుతో మాజీ ముఖ్యమంత్రి చం ద్రబాబు పార్టీ మహా నాడు వేదికగా మరోసారి మాయ హామీలు ఇచ్చి ప్రజలను మోసగించేందుకు వ్యూహాత్మకమైన ద్రోహానికి తెర తీశారని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు స్పష్టం చేశారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో మ్యానిఫెస్టో పేరుతో చంద్రబాబు ఇచ్చిన హామీ లను అమలు చేసే సత్తా ఆయనకు లేదని, అత నిది అబద్ధపు నైజం అని సూర్యనారాయణరావు ధ్వజమెత్తారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచే శానని, 40 ఏళ్ల రాజకీయ అనుభవం అంటూ పదే పదే చెప్పుకునే చంద్రబాబు 2014 ఎన్నికల్లో తాను ప్రకటించిన మ్యానిఫెస్టోలో ఎన్ని హామీలు అమలు చేశారో రాష్ట్ర ప్రజలకు చెప్పే ధైర్యం ఉం దా? అని ప్రశ్నించారు. 12వ ఫైనాన్స్ కమిషన్ సమయంలో చమురు, సహజ వాయువులు ఉత్పత్తి చేసే కంపెనీలు 50 శాతం లాభాలు రాష్ట్రానికి ఇవ్వాలన్న తీర్మానాన్ని అమలు చేయకుండా, ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఆయిల్ కంపెనీలతో కుమ్మక్కై ప్రజలను మోస గించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 20 లక్షల ఉద్యోగాలు ఓ పెద్ద బూటకం, బీసీలకు ప్రత్యేక చట్టం అనేది ఓట్ల కోసం చెప్పిన మాటే.. ఇలా చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసేవి అని సూర్యనా రాయణరావు విమర్శించారు. 'పోలీసు వ్యవ స్థను నువ్వెంత దుర్వినియోగం చేశావో రాష్ట్ర ప్రజలకు తెలుసు. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం, ఆయన భార్య, పిల్లలను ఎంతెలా చిత్ర హింసలు పెట్టావో, ఉద్యమకారులపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టించావో ఎవరికి తెలియనిది కాద'ని సూర్యనారాయణరావు గుర్తు చేశారు.

ఖరీఫ్ వేళ రిలీఫ్

- నాలుగోసారి వైఎస్సార్ రైతు భరోసా సొమ్ము
- ఒకటో తేదీన పంపిణీ
- జిల్లాలో 1,61,733 మందికి లబ్ధి
- రూ.121.29 కోట్ల జమ

సాక్షి అమలాపురం: ఖరీఫ్ సాగుకు సన్నద్ధ మవుతున్న రైతులకు మేలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా సొమ్ము పంపిణీకి సిద్ధమైం ది. జూన్ ఒకటో తేదీన వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ నిధులు నాలుగో విడత రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అదేరోజున డెల్టా కాలు వలకు సాగు, తాగునీరు విడుదల చేయాలని మూడు జిల్లాల పరిధిలోని ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు (ఐఏబీ) సమావేశాలు నిర్ణయించిన విషయం తెలిసిందే. ముందస్తు ఖరీఫ్ సాగు వల్ల గత ఏడాది ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్ప టికీ పంట నష్టం తక్కువగా నమోదయింది. దీనిని గుర్తించిన ప్రభుత్వం ఈ ఏడాది కూడా ముందస్తు సాగుకు సిద్ధమైంది. ముందస్తు సాగు ప్రయోజ నాలను రైతులకు వివరించడం ద్వారా ప్రతి రైతును సాగుకు సిద్ధం చేయాలని నిర్ణయించింది.

జిల్లాలో ఖరీఫ్ సాగుకు ఊతమిచ్చేలా రైతు భరోసా నిధులను విడుదల చేయాలని జిల్లా యం త్రాంగం సన్నాహాలు చేస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా సొమ్మును బటన్ నొక్కి రైతుల ఖాతాలలో జమ చేయను న్నారు. ఇదే సమయంలో జిల్లా పరిధిలోని కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో రైతు సదస్సు నిర్వహించనున్నారు. జిల్లాకు చెందిన మం త్రులు, ఎమ్మెల్యేలు రైతు భరోసా పీఎం కిసాన్ నిధి చెక్కును రైతులకు అందజేయనున్నారు.

అర్హత ఉన్న ప్రతీ రైతుకు లబ్ధి



రైతు భరోసా, పీఎం కిసాన్ నిధి సొమ్ములు అర్హత ఉన్న ప్రతీ రైతు ఖాతాలోనూ జమ కానున్నాయి. జూన్ 1వ తేదీన ఈ నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేయనున్నారు. రైతుల ఎంపిక అత్యంత పారద ర్శకంగా జరిగింది. భరోసా నిధుల వల్ల రైతు లపై అప్పుల భారం చాలా వరకు తగ్గుతోంది.

– కె.నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి

జిల్లాలో రూ.121.29 కోట్ల పంపిణీ

జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ నిధులను తొలి దఫాగా 1,16,733 మంది రైతుల ఖాతాల్లో రూ.121.29 కోట్లు జమ కానుంది. వీరిలో భూ యజమానులు 1,56,874 మంది కాగా, కౌలుదా రులు 4,859 మంది. గత ఏడాది కన్నా లబ్ధిదారుల సంఖ్య పెరగడం విశేషం. గత ఏడాది జిల్లాలో 1,49,529 మంది రైతులు లబ్ధి పొందగా, ఈ ఏడాది అదనంగా 7,345 మంది లబ్ధి పొందనున్నారు.


తొలుత ఇస్తానన్నది రూ.12,500 మాత్రమే

వైఎస్సార్ సీపీ మ్యానిఫెస్టోలో రైతు భరోసాగా ఏడాదికి రూ.12,500 ఇస్తానని మాట ఇచ్చారు. తరువాత దీనిని రూ.13,500కు పెంచారు. ఏటా మూడు దఫాలుగా దీనిని అందజేస్తున్నారు. దీనిలో కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి రూ.ఆరు వేలు. నాలుగేళ్లు ఇస్తామని ఎన్నికల ముందు చెప్పగా, దీనిని ఏటా ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఖరీఫ్, రబీ సాగు ముందు ఇస్తున్న రైతు భరోసా నిధుల వల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా చేస్తోంది. ఎరువులు, పురుగు మందులు అరువుపై తెచ్చుకునే అవసరం లేకుండా పోయింది. ఇలా చేయడం వల్ల వాటికి ఖర్చు మీద అదనంగా రూ.రెండు, రూ.మూడు వడ్డీ భారం తప్పినట్టయ్యింది. అలాగే రైతులు పెట్టుబడుల కోసం ధాన్యం షావుకార్ల వద్ద ముందస్తు అప్పు చేయాల్సిన అవసరం కూడా చాలా వరకు తగ్గింది. దీనివల్ల ఇటు వడ్డీ భారంతోపాటు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కన్నా తక్కువ ధరకు అమ్ము కోవాల్సిన దుస్థితి రైతులకు తప్పింది.



నియోజకవర్గం	భూ యజమానుల సంఖ్య	కౌలు రైతుల సంఖ్య	రైతు భరోసా పీఎం కిసాన్ నిధులు
అమలాపురం	16,183	158	12,24,68,500
ముమ్మిడివరం	22,109	265	16,76,63,000
పి.గన్నవరం	27,765	636	21,26,69,900
రాజోలు	25,630	72	19,27,24,700
కొత్తపేట	27,182	556	20,77,41,300
మండపేట	20,498	1,585	16,47,75,700
రామచంద్రపురం	17,507	1,587	14,32,05,000
మొత్తం	**1,56,874**	**4,859**	**121,29,97,000**

అఖిల్‌కు ఆలిండియాలో 24వ ర్యాంకు



సర్టిఫికెట్, మెడల్‌తో అఖిల్

అమలాపురం రూరల్ : జనుపల్లె గ్రామానికి చెందిన కొలిశెట్టి వీర సత్య సాయిబాబా అఖిల్ ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది నవంబ ర్‌లో ఫలితాలు వెలువడగా కోల్‌కతాలో ఆదివారం రాత్రి జరిగిన సదస్సులో సర్టిఫికెట్‌తో పాటు మెడ ల్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా అఖిల్ తల్లి దండ్రులు భ్రమరాంబ గంగా భవాని, వెంకటనాగ వసంతకుమార్ (బాబి), మావయ్య జగత సురేష్ ఆనందం వక్తం చేశారు.

క్లుప్తంగా

వ్యాపారి అదృశ్యంపై వీడని మిస్టరీ

• పలు కోణాల్లో పోలీసుల దర్యాప్తు


అదృశ్యమైన రామారెడ్డి

మండపేట: పట్టణానికి చెందిన ధాన్యం కమీషన్ వ్యాపారి అదృశ్యం మిస్టరీగానే మిగిలింది. ఘటన జరిగి ఐదు రోజులైనా అతని ఆచూకీ లభ్యం కాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనలో ఉన్నారు. స్థానిక బ్యాంకు కాలనీకి చెందిన గొలుగూరి వెంకట కోదండరామారెడ్డి ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం సమయంలో మోటారు సైకిల్‌పై ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో అదేరోజు రాత్రి అతని భార్య శ్వేతనాగదేవి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బైపాస్ రోడ్డులో రామారెడ్డి మోటారు సైకిల్‌ను శనివారం పోలీసులు గుర్తించారు. అతని ఫోన్ కాల్ డేటా ఆధారంగా పలువురు అనుమానితులను విచారిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలతో ఆయన్ను ఎవరైనా కిడ్నాప్ చేశారా?, ఇతర కారణాలేమైనా ఉన్నాయనే కోణాల్లో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. కేసు విషయమై సోమవారం పట్టణ ఎస్‌ఐ ఎం.అశోక్‌ను సంప్రదించగా కేసు దర్యాప్తు జరుగుతోందని, ఇంకా ఏ వివరాలు వెల్లడించలేమన్నారు.

పిడుగుపాటుకు ఇద్దరికి గాయాలు

పిఠాపురం: గొల్లప్రోలు మండలం చేబ్రోలులో ఆదివారం రాత్రి పిడుగుపాటుకు గురై ఇద్దరికి గాయాలయినట్టు గొల్లప్రోలు ఎస్సై వినయ్ ప్రతాప్ తెలిపారు. చేబ్రోలుకు చెందిన గొంప రమణ, వాకలపూడికి చెందిన గొర్ల గంగరాజులు చేబ్రోలులో ఒక పొలంలో గొర్రెలను మేపుతున్నారు. వర్షం వస్తుండడంతో గొర్రెలను పొలంలో వదిలి ఒక తాటి చెట్టు కింద తలదాచుకున్నారు. దూరంగా పిడుగు పడగా దాని ప్రభావంతో వీరికి స్వల్పంగా కాలిన గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ఇద్దరూ కోలుకున్నారని ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

గండేపల్లి: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందినట్టు ఎస్సై వై.గణేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని జెడ్.రాగంపేటకు చెందిన గొడ్డా సత్యవతి (39) మల్లేపల్లి శివారులోని ఒక రెస్టారెంట్‌లో పనిచేస్తోంది. ఈ నెల 25న పని ముగించుకుని అదే రెస్టారెంట్‌లో పనిచేస్తున్న గొడ్డా బ్రహ్మజీ మోటార్ సైకిల్‌పై ఇంటికి వెళుతుండగా మల్లేపల్లి శివారు పెట్రోల్ బంక్ సమీపంలోకి వచ్చేసరికి సత్యవతి రోడ్డుపై పడిపోగా గాయాలయ్యాయి. కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పట్టా పగ్గాల్లేని ఆనందం

• జేఎన్‌టీయూకే 9వ స్నాతకోత్సవం రేపు
• 66 మందికి బంగారు పతకాల బహూకరణ
• ముఖ్య అతిథిగా హాజరవుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
• ప్రముఖ వ్యాపారవేత్త చలమలశెట్టి అనిల్‌కు గౌరవ డాక్టరేట్
• రెండేళ్లకు కలిపి ఒకేసారి నిర్వహణ


వేడుకల నిర్వహణ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ కృత్తికాశుక్లా, వీసీ ప్రసాదరాజు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): అతిరథ మహారథుల చేతుల మీదుగా సంప్రదాయ వస్త్రధారణలో పట్టా (ఒరిజనల్ డిగ్రీ) అందుకోవాలన్న విద్యార్థుల కల సాకారమయ్యే సమయం ఆసన్నమైంది. వర్సిటీ అధికారులు ఐదు నెలల క్రితం జేఎస్‌టీయూ కాకినాడ వర్సిటీ 9వ స్నాతకోత్సవం నిర్వహణకు నోటిఫికేషన్ ఇవ్వడంతో వర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులు సహా అందరూ సిద్ధమయ్యారు. వర్సిటీ 8వ స్నాతకోత్సవం గత ఏడాది మార్చి9న నిర్వహించగా 9వ వేడుకలు బుధవారం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. 2020–21, 2021–22 రెండు విద్యా సంవత్సరాలకు సంబంధించి ఒకేసారి నిర్వహిస్తున్నారు. స్నాతకోత్సవంలో భాగంగా బీటెక్ విభాగంలో 1,07,595, బీఆర్క్ 124, బీ ఫార్మసీ 3,385, ఎంటెక్ 3,505, ఎంబీఏ 3,348, ఎంసీఏ 985, ఎంఫార్మసీ 645, బీబీఏ 33, ఫార్మడీ 468, బీఆర్క్ 124, ఎంఎస్ఐటీ ఇద్దరు విద్యార్థులు ఓడీలు(ఒరిజనల్ డిగ్రీ) పొందనున్నారు. 66 బంగారు పతకాలు, 144 పీహెచ్‌డీలు అందజేయనున్నారు. 2019 ఆగస్టు 17వ తేదీన ఏడవ స్నాతకోత్సవం నిర్వహించగా కులపతి హోదాలో అప్పటి రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ హాజరు కాగా గత ఏడాది వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

గ్రీన్‌కో ఫౌండర్ అనిల్‌కు గౌరవ డాక్టరేట్

స్నాతకోత్సవం సందర్భంగా సమాజంలో పేరొంది గుర్తింపు పొందిన వ్యక్తులకు వర్సిటీ తరఫున గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తారు. ఈ ఏడాది ప్రముఖ వ్యాపారవేత్త గ్రీన్‌కో గ్రూప్ వ్యవస్థాపకులు, సీఈఓ చలమలశెట్టి అనిల్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేస్తున్నారు. ముఖ్య అతిథులుగా కులపతి హోదాలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పాటు రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ, శాంత బయోటెక్ అధినేత డాక్టర్ కె.ఐ. వరప్రసాదరెడి, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి హాజరవుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ

జిల్లా యంత్రాంగం రెండు రోజులుగా ఏర్పాట్లు పర్యవేక్షిస్తోంది. కలెక్టర్ కృత్తికాశుక్లా, ఎస్పీ సతీష్‌కుమార్ రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాలను అప్రమత్తం చేసి ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకూ మాత్రమే గవర్నర్ షెడ్యూల్ ఉండటంతో ఈ మూడు గంటలూ వర్సిటీ ఆవరణతో పాటు చుట్టపక్కల ప్రాంతం పోలీస్ పర్యవేక్షణలో ఉండనుంది.

ఏర్పాట్లు పూర్తి



వర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 9వ స్నాతకోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రతి విద్యార్థికి వ్యక్తిగతంగా సమాచారంతో పాటు హాజరయ్యేవారి వివరాలు ముందుగా తీసుకున్నాం. వేడుకల నిర్వహణకు కమిటీలను నియమించి విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఏ ప్లస్ న్యాక్ గుర్తింపు హోదాలో వర్సిటీ స్నాతకోత్సవం నా హయాంలో నిర్వహించడం సంతోషంగా ఉంది.

– డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు, వీసీ, జేఎన్‌టీయూకే

ముగిసిన రగ్బీ పోటీలు


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే దొరబాబు

పిఠాపురం: స్థానిక ఆర్ఆర్‌బీహెచ్ఆర్ క్రీడా మైదానంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలు సోమవారంతో ముగిశాయి. పురుషుల విభాగంలో నెల్లూరు, తూర్పుగోదావరి జిల్లా, కర్నూలు, చిత్తూరు జిల్లాలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ స్థానాలు కై వసం చేసుకోగా, మహిళల విభాగంలో విజయనగరం, నెల్లూరు, ప్రకాశం, తూర్పుగోదావరి జిల్లాల జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ స్థానాలు సాధించాయి. ఈ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే పెండెం దొరబాబు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి దేశానికి వన్నె తెచ్చే క్రీడాకారులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. పాఠశాలలు, కళాశాలలతో పాటు క్రీడా మైదానాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుందన్నారు. రగ్బీ అసోసియేషన్ నాయకులు లక్ష్మణరావు, ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్, జిల్లా స్పోర్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బి.శ్రీనివాస్ కుమార్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి పద్మనాభం, ఏపీ రగ్బీ అసోసియేషన్ కార్యదర్శి బి.రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ నేతలు గండేపల్లి బాబీ, పచ్చిమళ్ల అప్పలరాజు పాల్గొన్నారు.

గోదావరిలో స్నానానికి దిగి వ్యక్తి మృతి


ఆశీర్వాదం మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

కె.గంగవరం: మండల పరిధిలోని కోటిపల్లిలో గల గౌతమి గోదావరి నదిలో దిగి కొంబత్తుల ఆశీర్వాదం(29) మృతి చెందాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోటిపల్లి శివారు పెద హరిజనపేటకు చెందిన ఆశీర్వాదం స్నానానికి గోదావరిలోకి దిగాడు. స్నానం చేస్తుండగా నీటి ప్రవాహానికి గల్లంతయ్యాడు. స్థానికుల సమాచారంతో రెవెన్యూ, పోలీసులు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం సాయంత్రం కోటిపల్లి గట్టు వద్ద ఆశీర్వాదం మృతదేహం తేలడంతో ఒడ్డుకు చేర్చారు. పోలీసులు శవ పంచనామా నిర్వహించి రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇన్‌చార్జి ఎస్సై కేవీవీ సీతారామచార్యులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేటి నుంచి బాలాజీ కల్యాణోత్సవాలు

రేపు రాత్రి 9.15 గంటలకు దివ్య కల్యాణం


బాల బాలాజీ స్వామి వారి ఆలయం


ఉభయ దేవేరులతో కొలువు తీరిన శ్రీబాలబాలాజీ స్వామి

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి ఆలయం వార్షిక దివ్య తిరు కల్యాణ మహోత్సవాలకు ముస్తాబైంది. పచ్చని మామిడి తోరణాలు, చలువ పందిళ్లు, విద్యుత్ దీపాల కాంతులతో ఆలయం కల్యాణ శోభతో అలరారుతోంది. స్వామి కల్యాణ మహోత్సవాలు మంగళవారం నుంచి శనివారం వరకు అయిదు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. జ్యేష్ఠ శుద్ధ దశమి మంగళవారం స్వామి వారి కల్యాణోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. స్వామివారి తిరు కల్యాణం జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి బుధవారం రాత్రి 9.15 గంటలకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పాంచరాత్ర ఆగమానుసారం కల్యాణోత్సవాలను నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఏసీ, ఈఓ డి.శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

గ్రామ చరిత్ర...

మూడున్నర దశాబ్దాల క్రితం అప్పన్న అనే బాలుడు తపస్సు చేసి తరించడం వల్ల ఈ గ్రామానికి 'అప్పనపల్లి' అని పేరు వచ్చిందని ప్రతీక. పూర్వం 'అర్పణేశ్వరుడు' అనే యతీంద్రుడు పలు పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడ వైనతేయ నదీ తీరాన ఇసుక మేటలు వేసిన ప్రశాంత స్థలంలో ముక్కంటిని ధ్యానిస్తూ శివ సాక్షాత్కారం పొందాడని, ఈ అర్పణ ఫలితాలు కాల క్రమేణా 'అప్పనపల్లి'గా ప్రసిద్ధి చెందాయని మరో కథనం.

ఆలయ చరిత్ర...

శ్రీ బాలబాలాజీ స్వామి కొబ్బరి కొట్టులో వెలిశారు. 1960వ సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి శ్రీ వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని తీసుకుని వచ్చి ఇక్కడ ప్రతిష్టించారు. ఆలయ వ్యవస్థాపకుడు మొల్లేటి రామస్వామి పూర్వం కొబ్బరి కాయల వ్యాపారం చేసేవారు. ఆ వ్యాపారం నష్టాలతో నడుస్తుండడంతో తిరుమల శ్రీవారికి వ్యాపారంలో వాటా పెట్టారు. అప్పటి నుంచి ఆ వ్యాపారం లాభాల బాటలో పయనించింది. అప్పటి నుంచి లాభంలో 10 శాతం వాటాను తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామికి సమర్పించేవారు. ఆ కొబ్బరి కొట్టులో తిరుపతి నుంచి తీసుకువచ్చిన శ్రీవారి చిత్రపటాన్ని ప్రతిష్ఠించారు. ఆ విధంగా ప్రతిష్టించిన శ్రీబాల బాలాజీ స్వామి వారిని దర్శించుకునేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పోటెత్తడం పెరిగింది. దీంతో నూతన ఆలయ నిర్మాణానికి రామస్వామి శ్రీకారం చుట్టారు.

నూతన ఆలయ నిర్మాణం

1970 మార్చి 18న నూతన ఆలయానికి శంకుస్థాపన జరిగింది. కొబ్బరి కొట్టులో ప్రతిష్ఠించిన శ్రీవారి చిత్రపటాన్ని అలాగే ఉంచి దానికి సమీపంలో నూతన ఆలయానికి రూపకల్పన చేశారు. కొత్త గుడిపై చిత్రీకరించిన గోవు–గొల్లవాడు, గీతోపదేశం వంటి అద్భుత చిత్రాలు భక్తులను పరవశింపజేస్తాయి. 1981లో దేవదాయశాఖ ఈ ఆలయాన్ని స్వాధీనం చేసుకుంది. దీనిపై కోర్టులో వ్యాజ్యాలు నడిచాయి. 1990 ఏప్రిల్ తొమ్మిదిన దేవాలయాన్ని దేవదాయ ధర్మాదాయ శాఖకు ధారాదత్తం చేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. 1991 జూలై నాలుగున టీటీడీ ఉచితంగా సమర్పించిన మూలవిరాట్, సబ్సిడీపై కొనుగోలు చేసిన పద్మావతి, ఆండాళ్, గరుడాళ్వార్‌లను శ్రీమాన్ త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్‌స్వామి చేతుల మీదుగా ప్రతిష్ఠించారు.

ఆలయానికి చేరుకునేది ఇలా...

స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులు రాజమహేంద్రవరం నుంచి వయా రావులపాలెం, గంటి మీదుగా తాటిపాక చేరుకోవాలి. రాజమహేంద్రవరం నుంచి ఆలయానికి 70 కిలోమీటర్ల దూరం. కాకినాడ నుంచి అమలాపురం, పాశర్లపూడి మీదుగా అప్పనపల్లి చేరుకునే వారికి 64 కిలోమీటర్లు. పైన పేర్కొన్న ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సు సదుపాయాలు ఉన్నాయి.

'అరుదైన గుండె'కు మెరుగైన చికిత్స

• రోగి శరీరంలో కుడివైపు గుండె • రెండు స్టంట్లు వేసి ప్రాణాలు నిలిపిన ఘటన
• డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా..
• కాకినాడ రాఘవ ఎమర్జన్సీ హాస్పిటల్ వైద్యుల ఘనత


శ్రీనివాస్‌తో డాక్టర్ రాఘవ చౌదరి, డాక్టర్ నగేష్

కాకినాడ క్రైం: కుడివైపు గుండె ఉన్న ఓ వ్యక్తికి అత్యంత అరుదైన శస్త్రచికిత్సను స్థానిక రాఘవ ఎమర్జెన్సీ ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహించారు. సీనియర్ కార్డియాలజీ నిపుణుడు డాక్టర్ నెక్కంటి రాఘవ చౌదరి శస్త్ర చికిత్సను నిర్వహించగా, ఆరోగ్యశ్రీ పేద రోగికి ఊపిరిపోసింది. రెండు స్టంట్లు వేశాక రోగి పూర్తిగా కోలుకోవడంతో ఈ వైద్య ప్రక్రియను ఆసుపత్రి ఎండీ డాక్టర్ నగేష్‌బాబు బృందం సోమవారం ఆసుపత్రిలో విలేకరులకు వెల్లడించింది. ఆయన మాట్లాడుతూ తాళ్లరేవుకు చెందిన 50 ఏళ్ల గుత్తుల శ్రీనివాస్ ఈ నెల 24వ తేదీన గుండె నొప్పితో తమ ఆసుపత్రిలో చేరాడని తెలిపారు. వివిధ పరీక్షల్లో ఎడమవైపు ఉండాల్సిన గుండె కుడి వైపు, కుడివైపు ఉండే కాలేయం(లివర్) ఎడమవైపు, ఎడమ భాగంలో ఉండే పొట్ట కుడివైపు ఉన్నాయని తేలింది. గుండెకు రక్త సరఫరా బలహీనంగా ఉండటంతో గుండె నొప్పిని నివారించేందుకు స్టంట్లు వేయాల్సి ఉంది. అయితే ఉన్న పరికరాలన్నీ గుండె ఎడమ వైపు ఉంటే నిర్వహించే చికిత్సలకు అనుకూలంగా మాత్రమే రూపొందించినవి. ఈ నేపథ్యంలో రోగి కుడి చేయి రేడియల్ ఆర్టరీ ద్వారా చికిత్స చేయాలని డాక్టర్ రాఘవ చౌదరి నిర్ణయించారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పరిధిలో యాంజియోగ్రామ్ సహా సంబంధిత పరీక్షలు చేసి క్లిష్టతరమైన శస్త్రచికిత్సను తన బృందంతో కలిసి ఈ నెల 26వ తేదీన నిర్వహించారు. రెండు స్టంట్లు అమర్చి గుండెకు రక్తప్రవాహాన్ని సుస్థిరం చేశారు. సోమవారం డిశ్చార్జి చేశారు. డాక్టర్ రాఘవ చౌదరి మాట్లాడుతూ రోగి వయసు 50 ఏళ్లనీ, పుట్టినప్పటి నుంచి అతడి శరీర భాగాలు అసంబద్ధ స్థానాల్లో ఉన్నాయన్న విషయం అతనికి తెలియదని అన్నారు. బాధితుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తన శరీర నిర్మాణం అత్యంత అరుదైనదని తెలిసి ఆశ్చర్యపోయానని అన్నాడు. తాను ఓ పేద దర్జీననీ ప్రభుత్వం అందించిన ఆరోగ్య శ్రీ సేవల వల్ల పైసా ఖర్చు లేకుండా పూర్తి ఉచితంగా చికిత్స జరిగి, పునర్జన్మ పొందానని చెబుతూ భావోద్వేగానికి గురయ్యాడు.

పండితుల అనుమతితోనే గర్భాలయ ప్రదక్షిణ

• డయల్ యువర్ ఈఓలో చంద్రశేఖర్ అజాద్


డయల్ యువర్ ఈఓ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈఓ చంద్రశేఖర్ అజాద్

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరంలోని శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో 'గర్భాలయ ప్రదక్షిణ' పండితులతో చర్చించి వారి అనుమతి మేరకు ఏర్పాటు చేశామని ఈఓ చంద్రశేఖర్ అజాద్ తెలిపారు. సోమవారం ఉదయం 10–30 నుంచి 11–30 గంటల వరకు దేవస్థానంలో డయల్ యువర్ ఈఓ కార్యక్రమం నిర్వహించారు. ఒక భక్తుడు మాట్లాడుతూ గర్భాలయ ప్రదక్షిణ వలన భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి ఆలయంలోకి వెడుతున్నారని ఇది శాస్త్ర సమ్మతం కాదని అన్నారు. ఒక్క ముక్కోటి ఏకాదశి నాడు మాత్రమే ఇలా స్వామివారిని దర్శిస్తారని అన్నారు.

దీనిపై ఈఓ సమాధానం ఇస్తూ భక్తులు స్వామివారి ఆలయంలోకి దక్షిణ ద్వారం ద్వారా ప్రవేశించి ఎడమ వైపు నుంచి కుడి వైపునుకు ప్రదక్షిణ చేసి ఉత్తర ద్వారం ద్వారా అంతరాలయంలోకి వెడతారని తెలిపారు. అక్కడ స్వామివారిని దర్శించి వెలుపలకు వస్తారని తెలిపారు. స్వామివారి సన్నిధిలో భక్తులు ఎక్కువ సేపు గడిపే అవకాశంతో బాటు స్వామి, అమ్మవార్లను మూడు వైపులా చూసే అవకాశం కలుగుతుందని తెలిపారు.

సహజ ఆసుపత్రి రత్నగిరి మీదనే నిర్వహించాలి

సహజ ప్రకృతి ఆసుపత్రిని రత్నగిరి మీద నుంచి దిగువన గల దేవస్థానం ఉచిత ఆసుపత్రికి మార్చడం వలన చాలా ఇబ్బంది పడుతున్నామని, దీనిని రత్నగిరిపై నిర్వహించాలని సహజ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్న పేషెంట్లు కోరారు. దీనిపై ఈఓ సమాధానం చెబుతూ తాను ఈఓగా బాధ్యతలు స్వీకరించకముందు సహజ ఆసుపత్రిని మూసివేశారని, తాను దానిని దిగువన గల దేవస్థానం ఆసుపత్రిలో నిర్వహించేలా ఏర్పాట్లు చేశానని తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ రమేష్‌బాబు, ఈఈ నూకరత్నం, ఏఈఓలు కృష్ణారావు, జగ్గారావు, భ్రమరాంబ, శానిటరీ ఇనస్పెక్టర్ వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తగ్గిన భక్తుల ఫోన్లు

ప్రతీ నెల డయల్ యువర్ ఈఓ కార్యక్రమంలో కనీసం 20 మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి ఫోన్ చేసి దేవస్థానంలో తమకు ఎదురైన ఇబ్బందులపై ఫిర్యాదు చేసేవారు. సలహాలు, సూచనలు చెప్పేవారు. కానీ ఈ సోమవారం జరిగిన కార్యక్రమంలో మాత్రం కేవలం నలుగురు మాత్రమే ఫోన్ చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభించాక ఇంత తక్కువ మంది ఫోన్ చేయడం ఇదే ప్రథమం.

అత్యాచారం, హత్యాయత్నం కేసుల్లో పదేళ్ల జైలు

అమలాపురం టౌన్: భార్యాభర్తలపై హత్యాయత్నం చేయడమే కాకుండా భార్యపై అత్యాచారం చేసిన నేరం రుజువు కావడంతో పి.గన్నవరం మండలం ఊడిమూడి శివారు చింతావారిపేటకు చెందిన పచ్చిమాల శ్రీనివాసరావుకు రాజమహేంద్రవరంలోని జిల్లా 8వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి పీఆర్ రాజీవ్ పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. ముద్దాయికి రూ.5 వేల జరిమానా కూడా విధించారు. అమలాపురం జిల్లా ఎస్పీ కార్యాలయం ఈ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం రాత్రి ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సంవత్సరం జనవరి నెలలో ఊడిమూడి శివారు చింతావారిపేటలో తమ సొంత ఇంట్లో భార్యాభర్తలు నివసిస్తున్నారు. అదే ఇంట్లో ఓ పోర్షన్‌లో ఉంటున్న పచ్చిమాల శ్రీనివాసరావు హత్యాయత్నం, అత్యాచారం కేసుల్లో నిందితుడు. కోడి దొంగతనంపై జరిగిన విషయమై ఆరా తీసిన భర్తపై కోపంతో పచ్చిమాల శ్రీనివాసరావు ఈ అఘాయిత్యాలకు పాల్పడ్డాడు. తొలుత భర్త తలపై సన్నికల్లు పొత్రంతో కొట్టి తీవ్రంగా గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా భార్యను కూడా తీవ్రంగా కొట్టి గాయపరిచాడు. ఇదే సందర్భంగా ఆమెపై అత్యాచారం కూడా చేశాడన్నది ముద్దాయి శ్రీనివాసరావుపై అభియోగం. అప్పట్లో ఈ కేసులకు సంబంధించి శ్రీనివాసరావుపై పి.గన్నవరం పోలీసు స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి. అప్పటి డీఎస్పీ వై.మాధవరెడ్డి సమగ్ర దర్యాప్తు చేసి బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా చార్జి షీటు నమోదు చేశారు. కోర్టులో సోమవారం జరిగిన తుది విచారణలో ముద్దాయి శ్రీనివాసరావుపై మోపిన నేరాలు రుజువు కావడంతో న్యాయమూర్తి రాజీవ్ పై విధంగా తీర్పు చెప్పారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మారిశెట్టి వెంకటేశ్వరరావు ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు వినిపించారు. ప్రత్యేక పర్యవేక్షణ వల్ల ఘటన జరిగిన నాలుగు నెలల్లోనే ముద్దాయికి శిక్షలు పడ్డాయని ఎస్పీ సుసరావు శ్రీధర్ తెలిపారు.